

నేటి దినపత్రిక

# సూర్య

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

www.suryaa.com

19 జనవరి 2026 పేజీలు : 08

సోమవారం


## మాతృ సంస్థలను మరువద్దు

- పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి : మంత్రి నారాయణ
- బీవీఎస్ స్కూల్ ఆధునికీకరణకు రూ.5.5 కోట్లు
- నెల్లూరు మున్సిపల్ స్కూళ్లకు కార్పొరేట్ కళ
- 15 పాఠశాలల అభివృద్ధికి మంత్రి హామీ
- అక్షరాలు నేర్పిన బడికి అండగా నిలవండి పూర్వ విద్యార్థులకు పిలుపు



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలను మర్చిపోకూడదని, మాతృ సంస్థల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాష్ట్ర మంత్రి పొంగురు నారాయణ పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలోని స్టోన్ హౌస్ పేట బీవీఎస్ మున్సిపల్ హైస్కూల్ పూర్వ విద్యార్థులతో కలిసి ఆయన పాఠశాల అభివృద్ధిపై ప్రత్యేక చర్చా కార్యక్రమం నిర్వహించారు. సుమారు 50 ఏళ్ల క్రితం ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థుల కోరిక మేరకు మంత్రి నారాయణ ఈ కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మంత్రి నారాయణని ఘనంగా సత్కరించారు. నెల్లూరు నగరంలోని మొత్తం 15 మున్సిపల్ స్కూళ్లను

-మిగతా 2లో

## ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు
# తెలుగువారి గుండెల్లో అజరామరం



- స్వర్గీయ ఎన్టీఆర్‌కు ఘన నివాళులు
- మార్చి 29న నియోజకవర్గంలో ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తాం
- ఎన్టీఆర్ తెలుగువాడి ఆత్మగౌరవానికి ప్రతీక, ప్రజా సేవకు ప్రతిరూపం
- రెండు రూపాయల బియ్యం ఇచ్చి పేదల ఆకలి తీర్చారు
- స్త్రీలకు ఆస్తిలో సమాన హక్కులు ఇచ్చి మహిళ సాధికారతకు కొత్త అధ్యాయం రాశారు
- సంక్షేమ పథకాలకు ఆద్యులు స్వర్గీయ ఎన్టీఆర్
- ఎన్టీఆర్ గారి వర్ధంతి కేవలం స్మరణ కాదు తెలుగు ప్రజల బాధ్యత
- చంద్రబాబు నాయుడు, యువ నాయకులు లోకేష్ సారధ్యంలో ఎన్టీఆర్ ఆశయ సాధనే లక్ష్యంగా టీడీపీ ముందడుగు వేస్తుంది
- ఎన్టీఆర్ వర్ధంతిలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

నెల్లూరు, మేజర్‌న్యూస్ :

వ్యక్తులు మరణించినా వారు ఆచరించిన విలువలు సజీవంగా నిలుస్తాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. కొడవలూరు మండలం రాజుపాళెం గ్రామంలో అన్న స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పుష్పాంజలి ఘటించారు. అనంతరం పేదలకు దుప్పట్లు దోమ తెరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ మరణించి మూడు దశాబ్దాలు దాటినా ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు తెలుగువారి హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయాయన్నారు. ఎన్టీఆర్ సృష్టించిన తెలుగు దేశం అనే ప్రజాహిత రాజకీయ విధానం ఇప్పటికీ ఎప్పటికీ ప్రజలతో కలిసి ముందుకు సాగుతుందన్నారు. సంక్షేమ పథకాలకు స్వర్గీయ ఎన్టీఆర్ ఆద్యులను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి నింపాలని ఉద్దేశంతో మార్చి 29న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోవూరు నియోజకవర్గంలో మహానేత ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆమె ప్రకటించారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు ఇచ్చి మహిళ సాధికారతకు ఎన్టీఆర్ కొత్త అధ్యాయం రాశారన్నారు. కూడు, గూడు, గుడ్డ తెలుగుదేశం పార్టీ విధానమని పేదల ఆకలి తీర్చేందుకు 2 రూపాయలకే కిలో బియ్యంతో పాటు రాష్టంలో లక్షలాది మంది పేదలకు పక్కా ఇళ్ళు నిర్మించి యిచ్చిన ఘనత మహానేత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. మండల వ్యవస్థ ద్వారా పరిపాలన వికేంద్రీకరణ చేపట్టి స్థానిక పరిపాలనలో బలహీన వర్గాలకు రిజర్వేషన్ల ద్వారా ఎన్టీఆర్ రాజ్యాధికారం కల్పించారన్నారు. తెలుగుగంగ ద్వారా

-మిగతా 2లో

### కల్తీ డీజిల్ నుంచి భూముల దోపిడీ వరకూ
## సర్వేపల్లిలో అక్రమాల బాట : కాకాణి



వెంకటాచలం, మేజర్‌న్యూస్ :

సర్వేపల్లి నియోజకవర్గంలో కల్తీ డీజిల్ దందా నుంచి ప్రభుత్వ, దేవాదాయ భూముల దోపిడీ వరకూ అక్రమాల పరంపర కొనసాగుతోందని మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ఆదివారం వెంకటాచలం మండలంలోని కసుమూరు, శ్రీరామపురం గ్రామాల్లో పర్యటించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికార పార్టీ నేతలే ఈ అక్రమాలకు అండగా నిలుస్తున్నారని విమర్శించారు. సర్వేపల్లిలో ట్యాంకర్లలో కల్తీ డీజిల్ నింపి, లారీలు, ట్రాలీలు, బంకర్ల యజమానులను బెదిరిస్తూ తమ వద్దే డీజిల్ కొనాలని హుకుం జారీ చేస్తున్నారని ఆరోపించారు. పెట్రోల్ బంకులతో సంబంధం లేకుండా అనధికారికంగా డీజిల్ విక్రయిస్తూ కోట్ల రూపాయల దోపిడీ జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులు, దేవాదాయ భూములు, రైల్వే భూములు మాత్రమే కాకుండా సామాన్య ప్రజల ఆస్తులకు కూడా భద్రత లేకుండా పోయిందని కాకాణి ఆందోళన

-మిగతా 2లో

### ఎన్టీఆర్ ప్రతి తెలుగు వాడి గుండె చప్పుడులో..
## జీవించే ఉన్నారు : ఎమ్మెల్యే ప్రశాంతమ్మ



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు అనే రాజకీయ సిద్ధాంతంతో రాజకీయం అంటే అధికారం కాదు ప్రజాసేవ అని స్వర్గీయ ఎన్టీఆర్ ఆచరణలో నిరూపించారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం పడుగుపాడు గ్రామంలో ఆమె తెలుగుదేశం వ్యవస్థాపకులు మహానేత ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి స్వర్గీయ ఎన్టీఆర్ భౌతికంగా మన మధ్య లేకపోయినా, ప్రతి తెలుగు వాడి గుండె చప్పుడులో జీవించే ఉన్నారన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని ఆమె టిడిపి నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఎన్టీఆర్ మనల్ని వదిలి వెళ్ళిన ఆస్తి కేవలం తెలుగుదేశం పార్టీ మాత్రమే కాదని తెలుగు వాడి

-మిగతా 2లో

## తెలుగు వారి ఆరాధ్య దైవం ఎన్టీఆర్

- మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు 30 వర్ధంతి సందర్భంగా నెల్లూరు నగరంలోని స్థానిక ఏడవ డివిజన్ కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి నేడు డివిజన్లోని వారి కార్యాలయం వద్ద ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగు వారి కీర్తిని దేశానికి చాటిన ఆంధ్రుల ఆరాధ్య దైవం మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు గారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కిన్నెరసాగర్ కిన్నెర కార్తిక్, వై.బుజ్జయ్య నాయుడు, డి.చలపతిరావు, చమ్మండి రాము, ఎం.వేణుగోపాల్‌రెడ్డి, పి.సుబ్బయ్య, ధనుంజయ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

# సౌత్‌మోపూర్ యూత్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్





**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ మండలంలోని సౌత్‌మోపూర్ గ్రామంలో సౌత్‌మోపూర్ యూత్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్ 9వ తేదీ నుండి 18వ తేదీ వరకు నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌కు ప్రథమ బహుమతిగా స్వర్గీయ కేతా వెంకట సుబ్బారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు కేత వెంకట రమణారెడ్డి రూ.30వేల రూపాయలు అందజేశారు. అదేవిధంగా ద్వితీయ బహుమతి స్వర్గీయ బొప్పరాజు పోలయ్య, ఉమామహేశ్వరి జ్ఞాపకార్థం వారి కుమారుడు బొప్పరాజు సురేంద్ర రూ.20వేల రూపాయలు అందజేశారు. అలాగే తృతీయ బహుమతి స్వర్గీయ వంగిపూడి చిన్నయ్య జ్ఞాపకార్థం వారి సోదరులు పెదరాగయ్య, దండు సునీల్ అందజేశారు. అదేవిధంగా ప్రతి మ్యాచ్‌కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ స్వర్గీయ అంబటి హరికృష్ణ జ్ఞాపకార్థం వారి సోదరులు నరేష్, సురేష్ అందించారు. అదేవిధంగా 9వ తేదీ నుండి 18వ తేదీ వరకు మైక్ సెట్ నిర్వహణకు దాతగా స్వర్గీయ బాలాజీ అంకయ్య, శివ శంకర్ జ్ఞాపకార్థం వారి సోదరులు అంకయ్య, భాస్కర్ అందజేశారు. ముగింపు రోజు క్రీడాకారులందరికీ భోజన సదుపాయం ఏర్పాటు చేసిన దాత గుంజి సతీష్ అందించారు. కార్యక్రమంలో సౌత్ మోపూర్ యూత్ కండే సతీష్,అంబటి సురేష్, షేక్ కరీం భాష, వై.శివరామయ్య, చీమల శ్రీనివాసులు, కూరపాటి శ్రీనివాసులు, నాసిన ప్రవీణ్, కండే మహేంద్ర, మైలా రామ్ కుమార్ రెడ్డి, ఆది, తీపులపూడి గౌతం, బొప్పరాజు నాగరాజు, మన్నవరం రాధాకృష్ణ, షేక్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు.. తెలుగువారి హృదయాల్లో అజరామరం

*(మొదటి పేజీ తరువాయి)*

రాయలసీమ సాగునీటి అవసరాలు తీర్చడంతో పాటు తెలంగాణలో పటేల్-పట్వారి వ్యవస్థ రద్దు చేసి సుపరిపాలనకు మార్గం సుగమం చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్‌ల సారథ్యంలో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ మహానేత ఆశయాలను ముందుకు తీసుకెళ్తుందని ప్రశంసించారు. వారసత్వం అంటే తండ్రి, తాతల సంపద పంచుకోవడంలోనే కాదు వారి ఆశయ సాధనలో సైతం అంటూ యువనేత లోకేష్ ఆచరణలో నిరూపిస్తున్నారని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి కొడవలూరు మండల అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జీవీయన్ శేఖర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు మందపాటి ప్రవీణ్ కుమార్‌రెడ్డి, భూలోకం విజయ్ కుమార్, మందపాటి రమణరెడ్డి, తువ్వర ప్రవీణ్, మండల నాయకులు, సర్పంచులు క్లస్టర్ యూనిట్, బూతు కమిటీ కన్వీనర్లు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కొడవలూరు మండల అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు,



రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జీవీయన్ శేఖర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు మందపాటి ప్రవీణ్ కుమార్‌రెడ్డి, భూలోకం విజయ్ కుమార్, మందపాటి రమణరెడ్డి, తువ్వర ప్రవీణ్, మండల నాయకులు, సర్పంచులు క్లస్టర్ యూనిట్, బూతు కమిటీ కన్వీనర్లు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

### కల్తీ డీజిల్ నుంచి భూముల దోపిడీ వరకూ

# సర్వేపల్లిలో అక్రమాల బాట : కాకాణి



*(మొదటి పేజీ తరువాయి)*

వ్యక్తం చేశారు. కాకుటూరు శివాలయానికి చెందిన భూములను లేఅవుట్ యజమానులకు విక్రయించినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. భక్తులు తీవ్ర నిరసనలు తెలిపినా స్పందన లేకపోవడం ఆశ్చర్యకరమని వ్యాఖ్యానించారు. కల్తీ డీజిల్ కేసులో పోలీసులు వాహనాన్ని పట్టుకుని స్టేషన్‌కు తరలించినప్పటికీ, ముఖ్య నాయకుల ఒత్తిళ్లతో గుట్టుచప్పుడు కాకుండా వదిలివేశారని ఆరోపించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు రోజురోజుకీ పెరుగుతున్నా పోలీసులు ప్రేక్షక పాత్రకే పరిమితమవడం అన్యాయమని మండిపడ్డారు.పొదలకూరులో లేఅవుట్ యజమానులను బెదిరించి, తప్పుడు కేసులు బనాయించి రెండు కోట్ల యాభై లక్షల రూపాయలు అక్రమంగా వసూలు చేశారని, సర్వేపల్లి చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వ, దేవాదాయ భూములు ఇష్టారాజ్యంగా హస్తగతం చేసుకుంటూ నేతలకు వాటాలు పంచుతున్నారని విమర్శించారు.గొలగమూడి ప్రాంతంలో నెలకు ఐదు లక్షల రూపాయలు వసూలు చేస్తూ అక్రమ సంత నిర్వహించి గోవధకు పాల్పడుతున్నారని, పామాయిల్ అసోసియేషన్ పేరుతో ట్యాంకర్ల యజమానులను మోసం చేసి నిత్యం కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిధులతో పాటు సీఎస్‌ఆర్ నిధులపైనా కన్నేసి జిల్లా కలెక్టర్ జోక్యం లేకుండానే యథేచ్ఛగా దోపిడీ సాగుతోందని అన్నారు. బూడిద తరలించే బంకర్ల నుంచి రోజుకు రూ.300 చొప్పున వసూలు చేసి ప్రతిరోజూ రూ.45 వేలు ముఖ్య నాయకుడి కార్యాలయానికి ముట్టజెబుతున్నామని స్థానిక నేతలే బహిరంగంగా చెబుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు, చిరు ఉద్యోగుల బదిలీలకూ శాతం లెక్కన వసూలు జరుగుతోందన్న విమర్శలు వాస్తవమేనని కాకాణి అన్నారు.ఈ పర్యటనలో అనారోగ్యానికి గురైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కసుమూరు గ్రామ సర్పంచ్ కడివేటి శివ తండ్రి సిద్ధయ్య, నెల్లూరి రమణమ్మలను పరామర్శించారు. అలాగే ఇటీవల మృతి చెందిన కడివేటి హేమంత్, కడిమి మస్తానమ్మల కుటుంబాలను కూడా ఆయన పరామర్శించి సానుభూతి తెలిపారు.

# మాతృ సంస్థలను మరువద్దు

### ▶ మంత్రి నారాయణ



*(మొదటి పేజీ తరువాయి)*

కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటికే దాతలు, వ్యాపారవేత్తల సహకారంతో పలు పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. వీఆర్ హైస్కూల్ అభివృద్ధి కోసం ఇప్పటికే 15కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు మంత్రి గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో బీవీఎస్ స్కూల్ ఆధునికీకరణ కోసం 5.5కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కేవలం ఆర్థికంగానే కాకుండా, పాఠశాల విద్యా ప్రమాణాలు పెంచేందుకు పూర్వ విద్యార్థులు తమ మేధోపరమైన సూచనలు, సలహాలు అందించాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి విద్యార్థికి మెరుగైన వసతులు అందించడమే తమ లక్ష్యమని మంత్రి నారాయణ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏడవ డివిజన్ కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి కిన్నెరసాగర్ కిన్నెర కార్తిక్, వై.బుజ్జయ్య నాయుడు, డి.చలపతిరావు, చమ్మండి రాము, ఎం.వేణుగోపాల్ రెడ్డి పి.సుబ్బయ్య ధనుంజయ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ప్రతి తెలుగు వాడి గుండె చప్పుడులో జీవించే ఉన్నారు : ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

*(మొదటి పేజీ తరువాయి)*

ఆత్మగౌరవం కూడా ఉందని తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం, ఆయన ఆశయాల బాటలో నడవడం, పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడటమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు జెట్టి మదన్ రెడ్డి, పెంచలయ్య, బత్తుల రమేష్, భరత్ రెడ్డి, రాఖీ, దారపనేని శ్రీనివాసులు నాయుడు, ఫిరోజ్, వనమ్మ, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు..

## అదొక ప్రభంజనం : ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తెలుగు వారి ఆత్మగౌరవం కోసం పార్టీ పెట్టి కేవలం తొమ్మిది నెలల్లోనే రాజ్యాధికారాన్ని చేపట్టి చరిత్ర సృష్టించడం ఒక్క రామారావుకే సాధ్యమైందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి పొంగూరు నారాయణ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బీదా రవిచంద్రతో కలిసి ఆమె మహానేత స్వర్గీయ ఎన్టీఆర్‌కి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతి రూపం అన్నారు. సినిమాల్లో రాముడు, కృష్ణుడి పాత్రలు పోషించి తెలుగు ప్రజలకు కనిపించే దేవుడయ్యారని రాజకీయాల్లో ప్రవేశానంతరం ముఖ్యమంత్రి అయ్యాక పేదల కష్టాల్లో తోడుండే 'అన్నయ్య' అయ్యారన్నారు. ఎన్టీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు ఒక వ్యవస్థని పదవులు ఆయనకు అలంకారం కాదు, ఆయన వల్లనే పదవులకు గౌరవం పెరిగిందని స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, నెల్లూరు నగర మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఉపరితల జల రవాణా కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మెన్ డాక్టర్ జెడ్ శివప్రసాద్ తదితరులు వున్నారు.

# మేరుగిరి సమోన్నతుడు నందమూరి : ఎమ్మెల్యే కాకర్ల

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు మేరు గిరి సమో న్నతుడుగా ప్రఖ్యాతి చెందిన నేతగా పేరుపొందాడని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన 30వ వర్ధంతిని పురస్కరించుకొని వింజమూరులోని పాత బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ముందుగా తెలుగు దేశం నేతలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి వర్ధంతి కేకులు కట్ చేసి అందరికీ పంచిపెట్టారు అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాజకీయ రంగంలో తొలిసారిగా అడుగుపెట్టి పార్టీని స్థాపించి అనతి కాలంలోనే అధికారాన్ని చేపట్టిన మహోన్నత వ్యక్తిగా ఆయన కొనియాడారు. తెలుగు ప్రజల గుండెచప్పుడు ఢిల్లీలోని గల్లీకి చాటి చెప్పాడని ఆయన అన్నారు. తెలుగు భాష తెలుగుదేశం పైన ఉన్న మమకారంతో తన పార్టీకి తెలుగుదేశం అని పేరు పెట్టి తెలుగుజాతి గౌరవాన్ని కాపాడారని తెలిపారు. తెలుగు ప్రజల సంక్షేమం కోసం అనేకమైన సంస్కరణలను ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన నాయకుడు అన్నారు. తొలిసారిగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం పరిపాలనను ప్రజలకు చేరువ చేయడం కోసం మాండలిక వ్యవస్థను తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అదేవిధంగా జనతా వస్త్రాలు చౌక ధరల దుకాణాలు తదితర సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారన్నారు. కేవలం రాజకీయ రంగంలోనే కాకుండా సినీ వినీలాకాశంలో తిరుగులేని నాయకునిగా వెలుగొందారన్నారు ప్రపంచ చరిత్రలోనే మకుటం లేని మహారాజుగా సినీ జగత్తును ఓలలాడించిన మహనీయునిగా కీర్తికెక్కారన్నారు. శ్రీరాముడన్న శ్రీకృష్ణుడన్న



శ్రీ వేంకటేశ్వర స్వామిగా అనేక అవతారాలను తాను పోషించి ఆ దేవతలందరూ ఇలానే ఉంటారారా అనే విధంగా నటించిన మహా నటునిగా అజయమానంగా నిలిచిన వ్యక్తి నందమూరి తారకరామారావు అన్నారు. ఎంపీపీ వనిపెంట హేమావతి మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ వనిపెంట వెంకటసుబ్బారెడ్డి పలువురు వక్తలు మాట్లాడుతూ.. స్వర్గీయ నందమూరి తారక రామారావు రాష్ట్రాన్ని చేసిన సేవలను బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు వసంతరావు కోడూరు నాగిరెడ్డి గురజాల గోపి ఎమ్మెస్ నాయుడు కెఎస్ నాయుడు పి.మాల్యాద్రి షేక్ ఖాజావలి అబ్దుల్ నబీ మహబూబ్ బాషా జి హజరత్ తిరుపతి ఆచారి జి నవీన్ గంగపట్ల వెంగయ్య దుద్దుకూరి శ్రీనివాసన్‌రెడ్డి కొండపల్లి వెంకటేశ్వర నాయుడు గురజాల వాసు నాయుడు శ్రీనివాసులు గణపంసుదర్శన్ రెడ్డి కంచర్ల శ్రీనివాసులు రేవనూరు శ్రీనివాస్ రెడ్డి ఇతర నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమీక్ష సమావేశం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని వాయునందన ప్రెస్ రోడ్ల గల ఎల్డర్స్ క్లబ్ కార్యాలయం ఆదివారం వెల్డర్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షురాలు ఎం.పార్వతి శంకర్ ఆధ్వర్యంలో డి.బాలయ్య సెక్రెటరీ కానుబోయిన గోపికృష్ణ కోశాధికారి విద్యాసాగర్ జాయింట్ సెక్రెటరీ బాబురావు హాజరు అయ్యారు. నూతన సంవత్సరంలో కొత్త కమిటీ మొదటి సమావేశంలో అనేక విధములైన బాధ్యతలను నిర్వహించడానికి ఏర్పడిన డైరెక్టర్లు తమ భవిష్యత్తు కార్య చరణం ప్రకటించారు క్రీడలపరంగా బాధ్యతను మాస్టర్ ఆధ్యాత్మిక ఛాంపియన్ వై.కోటేశ్వరమ్మ ప్రతి మహిళ, పురుషులకు, యువతకు ఆరోగ్యాభివృద్ధి కోసం మార్నింగ్ వాక్ నుండి వివిధ క్రీడల్లో శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని చేపడతామని వారు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఎల్డర్స్ క్లబ్బును సంప్రదించాలని తెలిపారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాల డైరెక్టర్ రామచంద్రయ్య మాట్లాడుతూ.. క్లబ్ ఆధ్వర్యంలో ఆసక్తిగల విద్యార్థులు పట్టణ ప్రజలకు పాటలు పాడడంలో శిక్షణ ఇస్తామని, అలాగే బాలల ఆరోగ్యం విద్యా విషయాల డైరెక్టర్ జి.లావణ్య మాట్లాడుతూ.. పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు ఆరోగ్యం వ్యక్తిత్వ వికాసం గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని, యువజన వికాసానికి డైరెక్టర్ చెన్న వెంకటరామయ్య కళాశాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహిన ఉంటుందని తెలిపారు. టి.విద్యవతి ప్రజల ఆరోగ్యం, యోగ పట్ల అవగాహన పెంచేందుకు డైరెక్టా పలు కార్యక్రమాలు చేపడతానని ఈ సందర్భంగా తెలిపారు. ఎలర్స్ క్లబ్ వాట్సాప్ గ్రూప్ ఇన్చార్జి డైరెక్టర్ రహమతుల్లా మాట్లాడుతూ.. రాజకీయాలకు మతాలకు అతీతంగా వాట్సఅప్ సందేశాలు ఉండేలా నిర్వహిస్తామని తెలిపారు. కావలి పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, అధికారులకు ప్రజల పక్షాన అవసరమైన సమయంలో అర్జీలు ఇచ్చి ప్రజల కోసం పనిచేస్తుంది. ఈ సమావేశా ల్లో క్లబ్ సభ్యులు నిర్ణయించారు. అలాగే జనవరి 26వ తేదీన భారతదేశ 80 వ గణతంత్ర దినోత్సవం రామ్మూర్తి పేట లో ఉన్న మున్సిపల్ మోడల్ స్కూల్లో ఘనంగా ఎల్డర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించేలా, కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ చాకలికొండ శారద పాల్గొన్నారు.

# దివ్యాంగ క్రీడాకారులకు దుప్పట్ల పంపిణీ



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు లిశ్రీ నూనె మల్లికార్జున యాదవ్ నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో దివ్యాంగ క్రీడాకారులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శారీరక వైకల్యాన్ని అధిగమించి క్రీడల్లో ప్రతిభ చూపుతున్న దివ్యాంగులకు ప్రోత్సాహం, గౌరవం అందించడం జనసేన బాధ్యత అని తెలిపారు. శ్రీ పవన్ కళ్యాణ్ సేవా సిద్ధాంతాలకు అనుగుణంగాలి, అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన రాజకీయం అని పేర్కొన్నారు. మాటలకన్నా చేతలతో సేవ చేస్తూ, బలహీన వర్గాల పక్షాన నిలబడే పార్టీగా జనసేన తన మానవతా దృక్పథాన్ని మరోసారి చాటిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, దివ్యాంగ క్రీడాకారులు పాల్గొన్నారు.

# చంద్ర ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన వరికుంటపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. తొలుత నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి ఆయన అందించిన అపూర్వ సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చంద్ర మధుసూదన్‌రావు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ ప్రజాసేవ ద్వితీయ ప్రస్థానం తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. కార్యకర్తలు నాయకులు అభిమానులతో కలిసి 'జోహార్ అన్న ఎన్టీఆర్ జోహార్ అన్న ఎన్టీఆరు అనే నినాదాలతో మారు బోగించాయి. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు టిడిపి మాజీ మండల అధ్యక్షుడు చంద్ర వెంకయ్య, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, తెలుగు యువత అధ్యక్షులు లక్ష్మి నారాయణ, మండల క్లస్టర్ కో కన్వీనర్ సుధాకర్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ నాదెళ్ల రాజా, సొసైటీ చైర్మన్ గోపి, సొసైటీ డైరెక్టర్లు కొండలరావు యాదవ్, మేడిద వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ మధు, జనసేన అధ్యక్షులు నాయబ్ రసూల్, టిడిపి నాయకులు సంధి రెడ్డి మాలకొండయ్య, ఆంద్రా బాలగురువారెడ్డి, పాలకొల్లు భాస్కర్ రెడ్డి, మాలెం రామ్మోహన్ రెడ్డి, గంగవరపు శివరామయ్య, ఎర్రగూటి మాలకొండ రెడ్డి, కూండ్ల లక్ష్మీనరసయ్య, పొద మాధవ, చెక్క మాధవరావు, తాతపూడి లాభాన్ నందిపాటి అరోణ్, దమ్ము పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం



**రాపూరు, మేజర్‌న్యూస్ :** తూమాయ ఆర్ఆర్ సెంటర్‌లో ఆదివారం మధ్యాహ్నం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దళితవాడకు చెందిన తూమాటి అశోక్ పూరిగుడిసె పూర్తిగా దగ్ధమైందని ఆ గ్రామ సర్పంచి పి.చంద్రమోహన్ తెలిపారు. ఈ ప్రమాదంలో పూర్వ గుడిసె పూర్తిగా కాలిపోయి అందులో ఉన్న రూ.20వేలు నగదు, బియ్యం, బట్టలు, మంచాలు పూర్తిగా కాలిపోయినాయని ఆయన తెలిపారు. పండుగ పర్వదినాల్లో ఇటువంటి ప్రమాదం గురై సర్వం కోల్పోవడం విచారకరంగా ఉందని ప్రభుత్వం వెంటనే తగిన ఆర్థిక సహాయాన్ని అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆ గ్రామ సర్పంచి చంద్రమోహన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన సలాం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఎంవి రావు ఫౌండేషన్ పురస్కారం ఆధ్వర్యంలో గుండె మడగల ఉన్నత పాఠశాలకు చెందిన బయాలజీ స్కూల్ అసిస్టెంట్ ఎస్కే అబ్దుల్ సలాం రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఆదివారం విద్యానగర్ లోనే కళానివేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఎమ్మెల్సీ విటపు బాల సుబ్రమణ్యం ఫౌండేషన్ సభ్యులు చేతుల మీదుగా అవార్డును ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాలలతో సత్కరించారు పలువురు ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా విటపు మాట్లాడుతూ.. సలాం పాఠశాలలో తనదైన శైలిలో బోధన గావిస్తూ విద్యార్థుల యొక్క భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారని తెలిపారు విద్యార్థులకు పోటీ పరీక్షల పట్ల ఏవిధంగా సిద్ధం కావాలో సూక్ష్మంగా అర్థమయ్యేలా వివరించడంలో నీటుగా ఉన్నారని ఎలాంటి పద్ధతులను అవలంబించినట్లయితే విద్యార్థులు ఉత్తమస్థాయిలో రాణించేందుకు విలుగా ఉంటుందని ఆయన చేసిన కృషిని కొనియాడారు.

# అపూర్వ కలయిక.. ఆత్మీయ పలకరింపు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని నాగార్జున ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో చదివిన విద్యార్థులంతా 17 ఏళ్ళ తర్వాత ఆదివారం అదే పాఠశాల కలిశారు. ఈ పాఠశాలలో 2007-08 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ పూర్వవిద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఒకటిన్నర దశాబ్దం తర్వాత ఘనంగా నిర్వహించారు. కుటుంబాలతో వచ్చి ఒకరి నొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. చిన్ననాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. వారికి చదువు చెప్పిన గురువులైన సుబ్బరావు, శ్రీధర్, బాలు, గాయత్రి, సంజీవ్, వెంకటేశ్వర్లు, హరిత, కిషోర్, దుర్గా, అనిత, రమేష్, కరీంఖాన్ లను శాలువా, మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారికీ మెమంటోలు అందించారు. అందరూ పాటలకు స్టెప్పులు వేసి, సినీ గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నరేంద్ర, వెంకటేశ్వర్లు, శ్రావణ్, శశిధర్, శ్రీనివాసులు, జనార్ధన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించాలి

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మారుతున్న కాల పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీడీవో కే శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విద్యార్థులలో నైపుణ్యత పెంపొందించడం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు ఎంపీపీ వనిపెంట హైమావతి ఎంఈఓ ఒకటి రెండు రమేష్ మధుసూదన్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుటుంబం సమాజం రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మూల కారణం విద్య అభివృద్ధి చెందనమేనని వారు తెలిపారు. ప్రస్తుతం మారుతున్న సమాజంలో తల్లిదండ్రుల లేదా సమాజం యొక్క అంచనాలతో మార్పులు వస్తున్నాయని ఆ మార్పులకు అనుగుణంగా విద్యా విధానంలో కూడా మార్పులు రావాల్సి ఉందన్నారు. వీటన్నింటికీ మూల కారణమైన వారు ప్రభుత్వం ఉన్నతాధికారులు, ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు విద్యార్థుల్లో నైపుణ్యత శక్తిని పెంపొందించేందుకు ఎలాంటి మార్పులు చేయాలి ఏ విధమైనటువంటి పద్ధతులను అవలంబించాలి అనే ఆలోచనను చేయాల్సి ఉందన్నారు గతంలో గురువు చెప్పేది విద్యార్థి వినేవాడు దానిని అనుసరించి నేర్చుకునే వాడని కానీ కార్యక్రమంగా మార్పులు వస్తూ బై పోలార్ ఎడ్యుకేషన్ సిస్టం అమల్లోకి వచ్చింది అన్నారు ఉపాధ్యాయుడు చెబుతూ ఉంటే విద్యార్థి వింటూ ఆలోచించే పద్ధతిలోకి వచ్చారన్నారు ప్రస్తుతం ట్రై ఫోల్డర్ ఎడ్యుకేషన్ సిస్టం అమలులో ఉందని దీని ద్వారా విద్యార్థి ఉపాధ్యాయుడు చెప్పే పాఠ్యాంశాలను వినడం, వాటిని అర్థం చేసుకొని ప్రశ్నించడం అనేటువంటి పద్ధతుల్లోకి వస్తున్నారన్నారు కావున విద్యార్థుల యొక్క మానసిక పరిస్థితులకు అనుగుణంగా విద్యా వ్యవస్థ మార్పులు రావాల్సి ఉందన్నారు. అవసరమైన సదుపాయాలను కల్పిస్తూ పిల్లలకు మానసికంగా మార్పులు తెచ్చే విధంగా విద్యా విధానంలో మార్పులు జరగాల్సిన అవసరం ఉందన్నారు ప్రస్తుతం డిజిటలైజేషన్ విద్యావిధానం జరుగుతున్నందున విద్యార్థులకు అందుకు అవసరమైన పరికరాలను సమకూరుస్తూ ఆ వాతావరణంనికి అనుగుణంగా బోధన జరిగే విధంగా చూడాలన్నారు ప్రభుత్వ పాఠశాలలో



ముఖ్యంగా పేద కుటుంబాల నుండి విద్యార్థులు వస్తారని వారి యొక్క మానసిక పరిస్థితులకు అనుగుణంగా బోధన చేయాల్సి ఉందన్నారు వారిలోనే నైపుణ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందని అందుకు అవసరమైన పరికరాలను ఎలా సమకూర్చుకోవాలి విద్య యొక్క ప్రాముఖ్యత ఏంటి అనే విషయాలను వారికి అవగాహనమయ్యే విధంగా తెలియజేస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం నూతన విధానానికి శ్రీకారం చుట్టినట్లు అన్నారు మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా విలువలను పెంచే విధంగా అందరం కృషి చేయాలని తెలిపారు వనిపెంట వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని అన్ని పాఠశాలల్లోని విద్యార్థులను రెండు విభాగాలుగా విభజించి 1 2 ఒక విభాగం మూడు నాలుగు ఐదు మరొక విభాగంగా చేసి వారిలో ఉన్నటువంటి మానసిక నైపుణ్యతను గుర్తించి వారిలో సృజనాత్మకతను వెలుగు తీసే విధంగా ఉపాధ్యాయులు అందరూ కృషి చేస్తారని తెలిపారు పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ఏ పాఠశాలకు ఏమి అవసరమైనా తమ దృష్టికి తీసుకురావాలని అందుకు అనుగుణంగా ఆ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. పాఠశాలలో కనీస వస్తువులను కల్పించి విద్యార్థులకు మెరుగైన నైపుణ్యత విలువలను పెంపొందించే దిశగా విద్యావిధానాన్ని మార్పు చేసే విధంగా ఉపాధ్యాయులుగా ప్రజాప్రతినిధులుగా మాతాధికారులుగా అందరం సమిష్టి బాధ్యత తీసుకుందామన్నారు విద్యార్థుల్లో గుణాత్మక విలువలను పెంపొందించే దిశగా విద్యాబోధన జరిగినట్లయితే ఆ విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. పలువురు ఉపాధ్యాయులు తమ తమ భావాలను ఆలోచనలను చేయాల్సినటువంటి మార్పులను సూచనలను ఆయన దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ వివేకానంద కళాశాల కరస్పాండెంట్ మద్దూరు గోపాల్ రెడ్డి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## ‘నేను’ ఎవరో తెలుసుకోవడమే అసలైన జ్ఞానం : ప్రేమ్ కుమార్

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** నేను అనేది ఎవరో తెలుసుకోవడమే అసలైన జ్ఞానమని, ఈ జ్ఞానము తెలుసుకోవాలంటే అంతర ప్రయాణం అనగా ధ్యానం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని సీనియర్ పిరమిడ్ మాస్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు. వింజమూరు లోని శ్రీ వేదవ్యాస వశిష్ట పిరమిడ్ ధ్యాన మహా శక్తి క్షేత్రము నందు ఆదివారం ఆత్మజ్ఞానం కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొని రమణ మహర్షి యొక్క అద్భుతమైన ఆత్మజ్ఞానాన్ని అందించారు. అనేక ఆధ్యాత్మిక ప్రశ్నలకు అంతర్థాలతో కూడిన సమాధానాలు విశ్లేషణ చేస్తూ, వివరించారు. ‘నేను’ అనేది తెలుసుకోవడమే అసలు సిసలైన జ్ఞానమని, ఈ జ్ఞానాన్ని రమణ మహర్షి పదే పదే చెప్పారని, మౌనం ద్వారా అనేకమంది ప్రాపంచిక మేధావులకు కూడా సమాధానం అద్భుతంగా వివరించిన బ్రహ్మజ్ఞాని రమణ మహర్షి అని, రమణ మహర్షి యొక్క లీలలు చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని, ప్రతి ఒక్కరూ రమణ మహర్షి యొక్క చరిత్రను తెలుసుకొని వారు చెప్పిన మార్గంలో నడుచుకున్నచో, జీవితం మూడు పువ్వులుబి ఆరు కాయలుగా ప్రతిక్షణం ఆనంద స్థితిలో ఉండవచ్చునని తెలియజేశారు. కొన్ని ఆచరణాత్మక క్రియలను ధ్యానులచే చేయించారు. ఈ మాస్టర్ గారి కుమార్తె సుప్రియ లోకేశ్వరి భగవద్గీత లోని శ్లోకాలను చక్కగా ఆలపిస్తూ, వాటి అంతరార్థాలను విశ్లేషించారు. ప్రతి మానవుడికి ఉండే తమోగుణం, రజో గుణం, సత్వ గుణాలను గూర్చి ఉదాహరణలతో సహా వివరించారు. ఆ గుణాలతో ఉండేవారు మరణించినచో, తదుపరి జన్మ ఎలా ఉంటుందో, ఆ



గుణాలలో ఉండే వారికి కర్మ ఫలితాలు ఎలా ఉంటాయో చక్కగా వివరించారు. అతి చిన్న వయసు అయినప్పటికీ వారి యొక్క జ్ఞానం అందరి హృదయాలకు హత్తుకున్నది. ప్రతి ఒక్కరూ చిన్న వయసు నుంచే భగవద్గీతను నేర్చుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ధ్యానులందరికీ చక్కటి ధ్యాన ప్రసాదం అందించారు. శాకాహారం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ మహాకరుణ బి.శాకహార ర్యాలీ నిర్వహించారు. జ్ఞానాన్ని అందించిన మాస్టర్లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుబ్బలక్ష్మి, రాధా, రాజేశ్వరి, ఉమా, స్వప్న, తేజ, రవిచంద్ర, పెంచలమ్మ, రవణమ్మ, సుబ్బారెడ్డి, చిన్న, ఆచారి, సత్యం ఇంకా పలువురు ధ్యానులు పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతలకు బహుమతులు ప్రధానం



**రాపూర, మేజర్‌న్యూస్ :** రాపూరు మండలంలోని బొజ్జనపల్లి గ్రామంలో నిర్వహించిన మాజీ చెన్ను బాలక్రిష్ణారెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ 2026 విజేతలకు ఆకిలవలస సర్పంచ్ చెన్ను పెంచలరెడ్డి బహుమతులు అందించారు. మూరంరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ 2026లో ప్రథమ స్థానంలో నిలిచిన రాపూరు బిగ్ బాస్ టీమ్, 2వ బహుమతి పొందిన బొజ్జనపల్లి యూత్ జట్లకు ఆదివారం సాయంత్రం బహుమతి ప్రధానం నిర్వహించారు.

## ఎన్టీఆర్‌కు ఘన నివాళి : ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా కావలి పట్టణంలో స్థానిక ట్రంకు రోడ్ లోనే సెల్ఫీ పాయింట్ దగ్గర 30వ వర్ధంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కావ్య మాట్లాడుతూ.. తెలుగుజాతి గర్వించదగిన మహా నాయకుడు ఎన్టీఆర్ అని సినిమా రంగంలో నట సార్వభౌముడిగా రాజకీయాల్లో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడిగా ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరిచిపోలేనివని తెలిపారు. సామాన్యుల గుండెల్లో నిలిచిన ప్రజా నాయకుడిగా ఎన్టీఆర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని వారు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు. రక్తదానం చేస్తున్న ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి పలకరించి వారిని అభినందిస్తూ, వారి సేవాభావాన్ని ప్రశంసించారు. రక్తదానం ద్వారా ఎంతోమంది ప్రాణాలు కాపాడవచ్చునని ఇటువంటి సేవా కార్యక్రమాల్లో యువత ముందు ఉండడం అభినందనీయమని వారు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని స్వీకరించారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించిన అవుతుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు, స్థానిక ప్రజలు ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.

## నవలాకులతోట 1వ డివిజన్‌లో ఎన్టీఆర్ వర్ధంతి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ పరిధిలోని 1 వార్డ్, నవలాకుల తోట నాలుగవ మైలు సెంటర్లో, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకటవ డివిజన్ ఎండి జావిద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దివంగత నేత, ఎన్టీఆర్ సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎండి జావిద్ తోపాటు టీడీపీ కార్యకర్తలు జానకి రామయ్య, సుబ్బరామయ్య, శేషు, రాజా, షరీఫ్, వెంకటేశ్వర్లు నాయుడు, ప్రసాద్ నాయుడు, గౌరీ, పురుషోత్తం, పెంచలయ్య, సుబ్రహ్మణ్యం, గోపి, బాబు,మణి, రాజేష్, రమణ, ముని రత్నం, షాహుల్, మజహర్, రమేష్, శ్రీకాంత్, వంశీ, ఇమామ్ హుస్సేన్, ఖాజా మొహిద్దీన్, మోహన్, సర్దార్, రాము, పద్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాపూరులో పోటాపోటీగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

- ఒక వర్గం ఎంపీడీఓ కార్యాలయంలో
- మరో వర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహణ
- చెన్ను సోదరులు, మైనారిటీ నాయకులు గైర్హాజర్

**రాపూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలను రాపూరులో టీడీపీ నాయకులు పోటాపోటీగా నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాపు మండలంలో అధికార తెలుగుదేశం పార్టీలో రెండు వర్గాలుగా పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆదివారం దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు సందర్భంగా ఒక వర్గం వారు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలవేసి ఎన్టీఆర్ జోహార్, ఎన్టీఆర్ అమరహై, తెలుగుదేశం పార్టీ జిందాబాద్ అనే నినాదాలు చేస్తూ ఘన నివాళులు అర్పించారు. మరో వర్గం రాపూరు ఆర్టీసీ బస్టాండ్ నుండి ప్రభుత్వ వైద్యశాల వరకు ర్యాలీగా బయలుదేరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ నాయకత్వం వర్ధిల్లాలి, తెలుగుదేశం పార్టీ జిందాబాద్, అమరహై ఎన్టీ రామారావు, జోహార్ ఎన్టీఆర్, జిందాబాద్ తెలుగుదేశం పార్టీ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి అనంతరం ఆసుపత్రిలోని రోగులకు పండ్లు రొట్టెలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ అనంతరం వెంకటగిరి నియోజకవర్గ టిడిపి వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి టిఎన్ ప్రసాద నాయుడు మాట్లాడుతూ.. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన రాపూరు పట్టణంలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్నామని అదేవిధంగా సేవా కార్యక్రమాల భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు రొట్టెలను పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు.

### నిజమైన టీడీపీ కార్యకర్తలకు అండగా ఉంటాం

ఈ కార్యక్రమానికి మండలంలోని 21 పంచాయతీ గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను టిఎన్ ప్రసాద్ నాయుడు అభినందించారు. సందర్భంగా పార్టీ నాయకులను కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. రాపూరు మండలంలోని 21 గ్రామ పంచాయతీలో నిజమైన పాత తెలుగుదేశం పార్టీ నాయకులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయడం జరుగుతుందని, ఎవరు అధైర్య పడొద్దని ఏ సమస్య ఉన్న నేరుగా తన నెంబర్కు ఫోన్ చేసి తెలపాలని వెంటనే స్పందించి మీ సమస్యను తక్షణమే పరిష్కరిస్తామని టిఎన్ ప్రసాద్ నాయుడు హామీ ఇచ్చారు.

### చెన్ను సోదరులు, మైనారిటీ నాయకులు, మాజీ అధ్యక్షులు దూరం

పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ సీఎం నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా నివాళులర్పించే కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్ను అశోక్ రెడ్డి, పెంచలకోన దేవస్థానం



ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, రాపూరు పీఏసీయస్ అధ్యక్షులు దందోలు వెంకటేశ్వర్లురెడ్డి పట్టణంలోని ముఖ్య మైనారిటీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనక పోవడంపై సర్వత్ర చర్చినియాంశంగా మారింది. రెండు వర్గాలుగా విడిపోయిన నేపథ్యంలో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండడం సరికాదని పలువురు కార్యకర్తలు, పార్టీ అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాపూరు పట్టణ టిడిపి అధ్యక్షులు వై కోటినాయుడు, క్లస్టర్ ఇంచార్జి నల్లవడ్ల వెంకటరమణారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కొండ్లపూడి రాఘవరెడ్డి, అకిలవలస సర్పంచ్ చెన్ను పెంచల రెడ్డి, బత్తిన శ్రీహరిరెడ్డి, తూమాయి మాజీ సర్పంచ్ ప్రకాష్ రావు, పచ్చిగళ్ళ రత్నయ్య, చెంచయ్య యాదవ్ ఇసుళ్ళ సూర్యప్రకాష్ యాదవ్ బాలకృష్ణారెడ్డి, ఖాజా, మహిళా నాయకురాలు రమణమ్మ, పోలంరెడ్డి పరంధామరెడ్డి, శంకరయ్య యాదవ్, సమయం ప్రసాద్, బండి గోపి, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు కరీం, సికిందర్ బొజ్జనపల్లి సర్పంచ్ నాగభూషణం, గోవింద్ రంగయ్య, వెంకటరత్నం, భాస్కర్, రసూల్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# యుగ పురుషుడు ఎన్టీఆర్..

### పొదలకూరులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** యుగపురుషులు యుగానికి ఒక్కరే పుడతారని అది నందమూరి తారక రామారావు ఒక్కరేనని పొదలకూరు పీఏసీఎస్ చైర్మన్ తలచీరు మస్తాన్ బాబు అన్నారు. పొదలకూరు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పంచాయతీ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ వైద్య శాలలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మస్తాన్‌బాబు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడులు మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని నలుదిశల వ్యాపింప చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. పేదలకు కూడు, గూడు, గుడ్డ అందించి వారి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. మండల వ్యవస్థను ప్రవేశపెట్టి పేదలకు పరిపాలనను దగ్గర చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. రెండు



రూపాయలకే కిలో బియ్యం పథకం, రూ.30లు పెన్షన్ పథకాలను ప్రవేశపెట్టి సంక్షేమానికి నాంది పలికారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోదూరు పెంచల భాస్కర్ రెడ్డి, అక్కెం సుధాకర్ రెడ్డి, అడపాల సుధాకర్‌రెడ్డి, టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు ఆదాల సుగుణమ్మ, కోవూరు వెంకటేశ్వర్లు నాయుడు, కలిచేటి ప్రభాకర్ రెడ్డి, సాదం గిరీష్, కలగట్ల సందీప్, వెంపులూరు అరుణ, అంతటి పెంచల నారాయణ, కరియావుల శ్రీనివాసులు నాయుడు, బాదుల పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఎన్‌టిఆర్ వీరాభిమానం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణానికి చెందిన నందమూరి తారక రామారావు వీరాభిమాని మెంటా హాజరత్ బాబు ఆదివారం తన అభిమానాన్ని చాటుకున్నాడు. అనాదిగా ఆయన ఎన్‌టిఆర్ వీరాభిమాని. ఆదివారం ఎన్‌టిఆర్ వర్ధంతి కాగా హాజరత్ బాబు ఎవరితో సంబంధం లేకుండా తన ఇంటి వద్దనే ఎన్‌టిఆర్ ఫొటో పెట్టుకొని పూలామాల వేసి నివాళులు అర్పించి తన అభిమానాన్ని చాటుకున్నాడు. ఇరుగుపొరుగు వారికి చాకోలెట్స్ పంచి పెట్టాడు.

### కారణజన్ముడు ఎన్టీఆర్ : కన్నబాబు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు కారణజన్ముడని రాష్ట్ర తెలుగుదేశం ఆర్గనై జింగ్ కార్యదర్శి గూటూరు మురళి కన్నబాబు పేర్కొన్నారు. ఆదివారం ఎన్‌టిఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు మండలం కరటంపాడు గ్రామంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి గజమాల వేసి ఘననివాళ్ళు అర్పించిన టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు మురళీకన్నబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలు ఏనుగంటి నాగయ్య చౌదరి, సీతారామయ్య, ఎన్టీఆర్ అభిమాని మెంటా హజరత్ బాబు లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, మాజీ ఎంపిటీసీ గార్లపాటి వేణుగోపాల్ నాయుడు, నెల్లూరు పార్లమెంట్ టిడిపి మాజీ అధికార ప్రతినిధి చంద్ర వెంకటసుబ్బానాయుడు, టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి వల్లూరు వెంకటరమణారెడ్డి, సోమశిల ఉత్తర కాలువ వైస్ చైర్మన్ పూనుగుంట ధనుంజయ్, మురగళ్ల గ్రామ టీడీపీ నాయకుడు పచ్చా వెంగయ్య, బండారుపల్లి గ్రామ నాయకుడు ఇప్పగుంట పెంచలయ్య, ఎంఆర్‌పిఎస్ నాయకుడు ఏసుపోగు బాబు, అశ్వినిపురం గ్రామ నాయకుడు గొర్ల రవి యువత నాయకులు కొండా ఓంకార్, ఎం.ప్రతాప్ రెడ్డి, నారంపేట గ్రామ నాయకుడు తూమాటి వేణు, షేక్ ఖాజా మొహిద్దీన్, మహబూబ్ బాషా, పెంచలయ్య, ఉదయ్, నజీర్, సుబహాని, బాబురావు, జబ్బార్, సుభాని, నజీర్, చెన్నయ్య గౌడ్ , గౌస్ ఖాన్, నరేష్, వెన్నవాడ నాయకుడు పెంచలయ్య, గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎన్‌సీసీ నేవల్ ఏ సర్టిఫికేటు పరీక్ష



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** 10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్‌సీసీ, నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గొదంగవే ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని పొదలకూరు రోడ్డు, దర్గామిట్ట జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల నందు ఆదివారం ఉదయం 9.00 గంటల నుంచి 1.00 గంట వరకు 'ఏ సర్టిఫికెట్ పరీక్ష' అత్యంత కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ఎన్‌సీసీ అధికారుల పర్యవేక్షణలో ప్రశాంతంగా నిర్వహించారు. 2024-25, 2025-26 విద్యా సంవత్సరాలలో రెండేళ్లు శిక్షణ పొందిన క్యాడేట్లకు ఈ పరీక్షలను నిర్వహించారు. దూర ప్రాంతాల కేడేట్ల సౌకర్యార్థం గుంటూరు, కావలి, నెల్లూరు మూడు కేంద్రాల్లోఈ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలకు 550 మంది ఎన్‌సీసీ కేడేట్లు హాజరై పరీక్షలు రాశారు. ఎన్‌సీసీ శిక్షణకు సంబంధించిన పలు అంశాలపై ఈ పరీక్షల్లో కేడేట్లను పరీక్షించడం జరిగింది. దేశానికి భావి బాల సైనికులను అందించడానికి క్రమశిక్షణ, అంకితభావన, సేవా భావం, జాతీయ సమైక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఎన్‌సీసీ కృషి చేస్తుందని లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గొదం గవే అన్నారు. నెల్లూరు కేంద్రంగా జిల్లా పరిషత్ హైస్కూల్ (బాలురు), (బాలికలు) దర్గామిట్ట, నెల్లూరు నందు నిర్వహించబడిన ఈ పరీ క్షలకు మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ వెంగళరావు నగర్, కెవిఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ భక్తవత్సల నగర్, ఈఎస్ఆర్ఎం హైస్కూల్ మూలపేట, లిటిల్ ఏంజెల్స్ హై స్కూల్ మూలపేట, సింహపురి పబ్లిక్ స్కూల్ వేదయపాలెం, అంబర్ వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్, అవెన్యూ సీబీఎస్సీ స్కూల్ నెల్లూరు, జడ్పీ హైస్కూల్ కొత్తూరు ఇందుకూరుపేట మండలం, ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాల సంతపేట, నెల్లూరు, ప్రగతి మహా విద్యాలయం దర్గామిట్ట, నెల్లూరు నగరంలోని దర్గామిట్ట జిల్లా ప్రజా పరిషత్(బాలురు) ఉన్నత పాఠశాల, (బాలికలు) ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ హైస్కూల్, సంగం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏఎస్ పేట, సివిఆర్ఎం హైస్కూల్, ముత్తుకూరు, మహాత్మా జ్యోతి రావు పూలే బీసీ బాలికల గురుకుల పాఠ శాల, గొలగమూడి తదితర పాఠశాలల ఎన్సిసి నేవల్ క్యాడెట్లు, ఆయా పాఠశాలలకు సంబంధించిన అసోసియేట్ ఎన్సిసి ఆఫీసర్లు గుండాల నరేంద్రబాబు, సివి నాగరాజు, డి.పెంచలయ్య, అరోరా, ప్రసాద్, లక్ష్మీ నారాయణ, కేర్ టేకర్ ఆఫీసర్లు శారద, ప్రియాంక, ఎన్సిసి పిఐ స్టాఫ్ లోకేష్, లక్ష్మణ్ కుమార్, బాదల్ పాండ, లక్ష్మీనారాయణ, షిప్ మోడలింగ్ ఇంస్ట్రక్టర్ ఎస్‌వి.రామన్, సీనియర్ అసిస్టెంట్లు కల్పన, షహనాజ్ బేగం, జూనియర్ అసిస్టెంట్ సుజాత, లస్కర్లు కుమార్ రాజా, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీయార్ అభిమానులకు సన్మానాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఎన్‌టిఆర్ అభిమానులు 10మందిని ఆదివారం టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఎన్టీయార్ వర్ధంతి సందర్భంగా ఆయన వీరాభిమానులుగా ఉన్న షేక్ గౌస్‌బాషా, ఎల్.వి.రమణయ్య, ఖాదర్‌బాషా, రామారావు, మోహనాచారి తదితర 10మంది ఎన్టీయార్ అభిమానులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో వారిని సన్మానించారు. ఎన్‌టిరామారావు అభిమానులుగా ఉన్న ఈ 10మందిని ఎన్టీయార్ వర్ధంతి సందర్భంగా సన్మానించడం సముచితమని భావించి ఈకార్యక్రమం నిర్వహించామని చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, మాజీ కౌన్సిలర్ ఖాదర్‌బాషా, మున్సిపల్ వైస్‌చైర్మెన్ సర్దార్ మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, ఆత్మకూరు మండలా ధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు దగ్గుమాటి శివకోటారెడ్డి, షేక్ మహబూబ్‌బాషా, గంధళ్ళ వేణు, మాదాల శ్రీనివాసులునాయుడు, మొలబంటి రాజశేఖర్, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, మాజీ కౌన్సిలర్లు గౌరిపర్తి నాగభూషణమ్మ, షేక్ రేష్మా, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, స్థానిక సిండికేట్‌రైతుసేవా సహకారసంఘ చైర్మెన్ పరిటాల సత్యనారాయణ,తెలుగుదేశం నాయకులు



వల్లూరు వెంకటరమణారెడ్డి, పుచ్చలపల్లి రవీంద్రారెడ్డి, ఈగా భాస్కర్‌రెడ్డి, నల్లబోతుల వెంకటేశ్వర్లు, ఏలూరు కిరణ్‌కుమార్,తోట సందీప్,కొండ్రెడ్డి రమణారెడ్డి, షేక్ ఖాజావలి, పందిపాటి రామ్మోహన్‌రెడ్డి, దాసరి మధుసూధనరావు, కాపా వెంకటసుబ్బయ్య, వీరపురెడ్డి సుదర్శన్‌రెడ్డి, ఖాదర్ బాషా, నాగినేని పెంచలనాయుడు, చంద్రా మల్లికార్జుననాయుడు, కొప్పోలు చిన్నపురెడ్డి, వేళ్ళ సుమతి, అంకిరెడ్డి, మహిమలూరు రామారావు, గోరీ షబ్బీర్, మథీన్, డక్కా మల్లికార్జున, తుమ్మల కొండారెడ్డి,టిడిపి సోషల్ మీడియా ప్రతినిధి అనంద్, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎన్టీయార్, బాలకృష్ణ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో యుగపురుషుడు స్వర్గీయ ఎన్టీఆర్

## టిడిపి నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అన్ని రంగాల్లో స్వర్గీయరాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు యుగ పురుషుడని తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం టిడిపి గౌరవాధ్యక్షులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ అన్నారు. ఆదివారం బ్రహ్మ దేవి గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచన మేరకు ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని కొత్తపల్లి నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి కొత్తపల్లితోపాటు మిగతా నాయకులు పూల మాలలు నివాళు లర్పించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కొత్తపల్లి మాట్లాడారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. టిడిపి ప్రభుత్వ పరిపాలనలో సంక్షేమ పథకాల తో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత ఆయనకు ఉందన్నారు. మండల వ్యవస్థను తీసుకువచ్చిన మహనీయుడు అన్నారు. కార్యకర్తలు అందరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షుడు విష్ణువర్ధన్ రావు, స్థానిక నాయకులు దాసరి శ్రీనివాసులు, బొబ్బేపల్లి అంకయ్య, ప్రసాదు, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) వర్ధంతి వేడుకలను మండల కేంద్రమైన ఏఎస్పేట గ్రామంలో మండలంలోని టిడిపి నేతలు కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనలతో ఏఎస్ పేట మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వెల్ఫేర్ డెవలప్మెంట్ డైరెక్టర్ అబ్బూరి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏఎస్ పేటలోని బస్టాండ్ సెంటర్లో ఉన్న దివంగత నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏఎస్ పేట లోని దర్గా వద్దకు వచ్చి ఉన్న మానసిక సమస్యలతో బాధపడుతున్న వారికి పండ్లు రొట్టెలు అందజేశారు అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ.. తెలుగుజాతి ఖ్యాతిని నలుదిశల వ్యాపింపజేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని తెలిపారు ఎన్టీఆర్ సేవా భావాన్ని స్మరించుకున్నారు అలాగే రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని, పెన్షన్ పథకాలను పలు సంక్షేమానికి నాంది పలికారని పేర్కొన్నారు



పేదలకు కూడు, గూడు, గుడ్డ అందించి వారి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు ఆయన ప్రవేశపెట్టిన పథకాలునేటికీ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు రాజవోలు పీఏసీఎస్ చైర్మన్ కే నరసింహారెడ్డి మండల టిడిపి ఉపాధ్యక్షులు పులిమి సుధాకర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్ భాష మండలంలోని టిడిపి నాయకులు అల్లంపాటి మాధవరెడ్డి దేవరాల హజరత్ అయ్యా షేక్ జిలాని భాష పైడి శ్రీనివాసులు నాయుడు అఫ్జల్ షేక్ షబ్బీర్ దలువాయి వెంకటేశ్వర్లు సురేష్ ఖాజామీయా మండల కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రహమత్ నవాజ్ మదనయ్య సుబ్బారెడ్డి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సాగరంలో నేటి నుంచి గంధం మహోత్సవం

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన అనంతసాగరంలో శ్రీశ్రీశ్రీ హజరత్ సయ్యద్ షా యూసుఫ్ అలీ షా ఖాదరి రహమతుల్లా అలై వారి 44వ గంధ మహోత్సవ ఆస్థాన యూసుపియా సజ్జ ధనషిన్, పీఠాధిపతి సయ్యద్ హాజీ ఆలీషా ఖాదరి, సయ్యద్ హాలీ ఆలీషా ఖాదరి, (నజీర్ సాహెబ్) ఆదివారం తెలిపారు. వివరాలు 19-1-2026 వ తేదీ సాయంత్రం 6 గంటలకు గిలాఫ్ చదివింపులు, అన్నదాన కార్యక్రమం, రాత్రి 10 గంటలకు గొప్ప ఖవాలి పాటకచేరి జరుగుతుందని తెలిపారు. 20, 21, ఉదయం తెల్లవారుజామున 5 గంటలకు దర్గా వద్ద నుండి గంధం ఊరేగింపుగా బయలుదేరి ఫకీర్ల జరుబులతో మేళ తాళాలతో డప్పు వాయిద్యాలతో అనంతసాగరం పురవీధులు తిరిగి మరల దర్గా వద్దకు చేరుకొని ప్రత్యేక గ్రంథం మహోత్సవ ఫాతిహా సలాములు దువా జరుగుతుందని తెలిపారు. 21-1-2026 ఉదయం తహలీల్ ఫాతిహా ఖురాన్ పటనం తరువాత ఫాతిహాఖాని జరుగుతుందని తెలిపారు. ఈ గంధ మహోత్సవానికి హిందూ ముస్లిం సోదరులు వేలాదిగా పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందగలరని ఆశిస్తున్నాము. ఆస్థాన ఏ యూసుఫియా సజ్జా ధనషీన్ పీఠాధిపతి సయ్యద్ హాజీ అలీషా ఖాదిరి సయ్యద్ హాజీ అలీషా ఖాదరి (నజీర్ సాహెబ్) తెలిపారు. శిష్య బృందము, బంధుమిత్రుల ఆధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు.

# సాగరంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన అనంతసాగరంలోని బస్టాండ్ సెంటర్లో ఆదివారం టిడిపి మండల అధ్యక్షులు మెట్టుకూరు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి తెలుగుదేశం నాయకులు పూలు జల్లి నివాళులర్పించారు. ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలు కొనియాడారు. జోహార్ ఎన్టీఆర్, జోహార్ ఎన్టీఆర్, జోహార్ ఎన్టీఆర్ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు బొర్రాబాబు, ఆత్మకూరు నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ బొల్లినేని ప్రభాకర్, అనంతసాగరం మండలం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మెట్టు కూరు మనోజ్ కుమార్ రెడ్డి, నెల్లూరు జిల్లా తెలుగు యువత కార్యనిర్వక కార్యదర్శి కమ్మ ప్రభాకర్ నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ రైతు సంఘం అధ్యక్షులు చల్లా చంద్రశేఖర్ రెడ్డి, తెలుగునాడు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పోకల శ్రీనివాస్ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి సుంకర వెంకటసుబ్బయ్య, తెలుగుదేశం నాయకులు అనకర్ల కిరణ్, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, పాల్గొన్నారు.

# 33వ డివిజన్‌లో ఎన్టీఆర్ వర్ధంతి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ పరిధిలోని 33వ డివిజన్ వాటర్ ట్యాంక్ సెంటర్‌లో టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి డైరెక్టర్ మన్నెం పెంచలనాయుడు, టిడిపి డివిజన్ అధ్యక్షులు కరణం హాజరత్ నాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 30 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి హాజరయ్యారు. దివంగత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ఎన్టీఆర్ చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తాళ్లూరి అవినాష్, బిజెపి నెల్లూరు నగర అధ్యక్షులు మండ్ల ఈశ్వరయ్య, టిడిపి నెల్లూరు రూరల్ పొలిటికల్ మేనేజర్ జలదంకి సుధాకర్, దామినేని బుజ్జయ్య నాయుడు, తలపనేని రమేష్, తుమ్మల శ్రీనివాసులు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వడ్లమూడి రమేష్ చౌదరి, నెల్లూరు రూరల్ యూత్ జనరల్ సెక్రటరీ మెట్టు క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పడారుపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ పరిధిలోని పడారుపల్లిలో ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, టిడిపి డివిజన్ అధ్యక్షుడు మేకల మధు, టిడిపి నాయకులు పామూరు సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదల పెన్నిధి దివంగత ఎన్టీఆర్ కు భారతరత్న అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సుధాకర్ రెడ్డి, బాబు నాయుడు, నగళ్ళ బాబూజీ, కాకు మల్లికార్జున, భాస్కర్ శివ, మాలాద్రి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని దశదిశలా వ్యాపింపజేసిన ఎన్టీఆర్

## ● యుగపురుషుడు, కారుణజన్ముడు ● సంక్షేమాల రూపశిల్పి ● సంస్కరణల నేత



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని దశదిశలా వ్యాపింపజేసిన మహనీయుడు, సినీ, రాజకీయరంగంలో రికార్డు సృష్టించిన యుగపురుషుడు, కారణజన్ముడు, రాష్ట్రంలో సంక్షేమకార్యక్రమాల రూపశిల్పి, అనేక సంస్కరణలు చేసిన మహానేత దివంగత ముఖ్యమంత్రి, తెలుగుదేశం వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు అని పలువురు టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండు వద్ద అన్నాక్యాంటిన్ ఆవరణలో ఎన్‌టిరామారావు 30వ వర్ధంతి కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్టీయార్ విగ్రహానికి టిడిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. జ్యోతిప్రజ్వలనంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి ప్రసంగిస్తూ ఎన్‌టిరామారావు సినీరంగంలో అన్నిరకాల పాత్రలు పోషించి ఉమ్మడిరాష్ట్రంలోనే కాకుండా జాతీయస్థాయిలో అత్యంత అశేషాభిమానాన్ని, ఆదరణను పొందారని, రాష్ట్రంలో రాజ్యాంగవిద్దూరమైన పరిణామాల క్రమంలో రామారావు 1983 లో తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9నెలల్లోనే ప్రజాదరణతో అధికారం చేజిక్కించుకున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కూడు,గుడ్డ, గూడు నినాదంతో 2రూపాయలకే కిలోబియ్యం, 25రూపాయలకే జనతావస్త్రాలు, పక్కాగృహాల పథకాలను అమలుచేశారని, మాండలిక విధానం, ఏకగవాక్ష విధానం, పటేల్,పట్వారి వ్యవస్థల రద్దు, బిసిలకు ప్రాధాన్యత, స్థానిక రాజ్యాధికారరిజర్వేషన్లు, మహిళలకు సమానాస్థిహక్కు, మహిళలకు స్థానిక సంస్థల పాలనలో 33శాతం రిజర్వేషన్లు, మహిళా యూనివర్శిటి ఏర్పాటు, మహిళాబ్యాంకు ఏర్పాటు తదితర అనేక సంస్కరణలు తెచ్చారని, అనేక సంక్షేమపథకాలను రూపొందించి అమలుచేశారని, అన్నిప్రాంతాల అభివృద్ధికి తీవ్ర కృషి చేశారని, సోమశిల, హంద్రీనీవా, గాలేరునగిరి తదితర ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టిసారించి రైతులకు సాగునీటిని అందించారని చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, రాష్ట్ర టిడిపి లీగల్‌సెల్ కార్యదర్శి ఎల్.వి.రమణయ్య, సీనియర్ తెలుగుదేశం నాయకుడు కేతా విజయభాస్కర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్, ఎన్టీయార్ వీరాభిమాని గౌస్‌బాషా, మాజీ కౌన్సిలర్ ఖాదర్‌బాషా, మున్సిపల్ వైస్‌చైర్మెన్ సర్దార్ తదితరులు ప్రసంగించారు. ఎన్‌టియార్ జీవితవిశేషాలు, ఆయన సినీ, రాజకీయ ప్రాధాన్యతలు, ఆయన సంక్షేమ పాలన, అన్నివర్గాల సంక్షేమం, అన్నిప్రాంతాల అభివృద్ధి కోసం చేసిన కృషిని వారంతా కొనియాడారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు దగ్గుమాటి శివకోటారెడ్డి, షేక్ మహబూబ్‌బాషా, గంధళ్ళ వేణు, మాదాల శ్రీనివాసులునాయుడు, మొలబంటి రాజశేఖర్, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, మాజీ కౌన్సిలర్లు గొరిపర్తి నాగభూషణమ్మ, షేక్ రేష్మా, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, స్థానిక సిండికేట్ రైతుసేవాసహకారసంఘ చైర్మెన్ పరిటాల సత్యనారాయణ, తెలుగుదేశం నాయకులు వల్లూరు వెంకటరమణారెడ్డి, పుచ్చలపల్లి రవీంద్రారెడ్డి, ఈగా భాస్కర్‌రెడ్డి, నల్లబోతుల వెంకటేశ్వర్లు, ఏలూరు కిరణ్‌కుమార్,తోట సందీప్, కొండ్రెడ్డి రమణారెడ్డి, షేక్ ఖాజావలి, పందిపాటి రామ్మోహన్‌రెడ్డి, దాసరి మధుసూధనరావు, కాపా వెంకటసుబ్బయ్య, వీరపురెడ్డి సుదర్శన్‌రెడ్డి, ఖాదర్‌బాషా, నాగినేని పెంచలనాయుడు, చంద్రా మల్లికార్జుననాయుడు, కొప్పోలు చిన్నపురెడ్డి, వేళ్ళ సుమతి, అంకిరెడ్డి, మహిమలూరు రామారావు, గోరీ షబ్బీర్, మథీన్, దక్కా మల్లికార్జున, తుమ్మల కొండారెడ్డి,టిడిపి సోషల్‌మీడియా ప్రతినిధి అనంద్, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎన్టీయార్, బాలకృష్ణ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేత రాజుపాలెం జట్టు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పర్వదిన సందర్భంగా చుంచులూరు గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఉత్సాహంగా ఆదివారంతో ముగిసాయి. మొత్తం 25 జట్లు పాల్గొనగా చుంచులూరు, రాజుపాలెం జట్లు ఫైనల్‌కు చేరాయి. ఉత్కంఠగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో రాజుపాలెం జట్టు గెలుపొంది విన్నర్ ట్రోఫీని గెలుచుకుంది. చుంచులూరు టీం అద్భుతమైన పోరాటపటిమను ప్రదర్శించి రన్నర్ ట్రోఫీని దక్కించుకుంది. విన్నర్స్‌కు జొన్నా సత్యనారాయణ, కంచి రాము విన్నర్స్ ట్రోఫీని మరియు 15000 రూపాయల నగదు బహుమతి అందజేశారు. రన్నర్స్ జట్టుకు కొండ్రెడ్డి నరసా రెడ్డి, వారి కుమారులు నవీన్ కుమార్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి రన్నర్స్ ట్రోఫీ, 10000 రూపాయలు నగదు బహుమతి అందజేశారు. చుంచులూరు జట్టుకు చెందిన బెస్ట్ బ్యాట్స్ మెన్ పవన్‌కు, బెస్ట్ బౌలర్ మాల్యాద్రికి బత్తలపల్లి రోశి రెడ్డి వారి కుమారులు శ్రీనివాసులురెడ్డి, పవన్ కుమార్‌రెడ్డిలు ట్రోఫీలు అందజేశారు. ఈ పోటీలు జరిగిన నాలుగు రోజులు చుంచులూరు మాజీ సర్పంచ్ దువ్వూరు జయదేవ్ వారి కుమారులు



రవికుమార్, శివకుమార్, వెంకటేశ్వరరావు అలియాస్ చిట్టి రుచికరమైన విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన బాసిరెడ్డి కృష్ణారెడ్డి, శివారెడ్డి, నాగిరెడ్డిలు చుంచులూరు టీం ప్లేయర్స్‌కు టీ షర్ట్‌లు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, చుంచులూరు యూత్, క్రీడాకారులు, రాజుపాలెం క్రికెట్ టీం సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టమైన ఏర్పాట్లు మధ్య ఎన్‌సీసీ పరీక్షలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి వెంగళరావునగర్‌లో ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు పురపాలక ఉన్నత పాఠశాలలో ఆదివారం ఎన్‌సీసీ సర్టిఫికెట్ పరీక్షని 10 ఏ నావెల్ యూనిట్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కమాండ్ గణేష్ గోదం గవే ఆదేశాల మేరకు కట్టుదిడ్డమైన ఏర్పాట్లు మధ్య నిర్వహించారు. ఈ పరీక్షకు వెంగళరావు నగర్ కావలి నుండి ఒట్టుర్ మోడల్స్ హై స్కూల్ నుండి అల్లూరు ఆర్కే హెచ్, నుండి మొత్తం సుమారు 15 మంది క్యాండిడేట్స్ ఈ పరీక్షకి హాజరు కావాల్సి ఉండగా 139 మంది హాజరయ్యారు. 11మంది గైహాజరు అయ్యారు. ఈ పరీక్షకు 2024-26 బ్యాచ్ కాండిడేట్స్‌కు ఈ పరీక్షలో నిర్వహించడం జరిగింది. పరీక్ష బహుళైచిక సమాధానాల ద్వారా ఓఎంఆర్ విధానంలో జరిపి ఆ తర్వాత నిర్వహించనున్నా ఈ పరీక్ష నిర్వాణకు పరిశీలకులు 10 ఆంధ్ర నావెల్ యూనిట్ ఎన్సిసి నెల్లూరు నుండి సాగర్ ముకుంద పర్యవేక్షించారు. ఈ పరీక్షలకు ఇన్విజిలేటరల్గా ఏఎన్ఓలు విద్యాసాగర్, మస్తానయ్య, కొండారెడ్డిలు వ్యవహరించారు. డ్రిల్ టెస్ట్‌ని పిఓ అన్రాగ్ పిఓ దీపక్ నిర్వహించారు. అనంతరం భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఏఎన్ఓ తిప్పిరెడ్డి కొండారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.వెంకటేశ్వర్లుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కసుమూరులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** మండలంలోని కసుమూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మహానేత స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ చేసిన సేవలను స్మరించుకున్నారు. ప్రజా సంక్షేమం, పేదల అభ్యున్నతిని లక్ష్యంగా ఎన్టీఆర్ చేపట్టిన కార్యక్రమాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రావూరు రాధాకృష్ణమ నాయుడు, కట్టంరెడ్డి రాధాకృష్ణ రెడ్డి, వెంకటాచలం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, చల్లా నాగార్జున రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. నేతలు మాట్లాడుతూ, ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడు పురస్కారానికి తాళ్లపాలెం ఎంపిక



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు బీసీ కాలనీకి చెందిన ఉపాధ్యాయుడు తాళ్ళపాలెం సుబ్రహ్మణ్యం, ఎంవి రావు ఫౌండేషన్ ఉమ్మడి రాష్ట్రల ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్నీ విద్యానగర్‌లో విద్యావికాస్ కళవేదికలో మాజీ ఎమ్మెల్సీ విఠపు బాల సుబ్రహ్మణ్యం, ప్రముఖుల చేతుల మీదగా అందుకున్నారు ఆయనను శాలువా పూలమాలతో సత్కరించి మెడల్ సర్టిఫికెట్ను ప్రదానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుబ్రహ్మణ్యం తన విద్యాబోధనను వినూత్నంగా చేసి విద్యార్థులలో అంతర్గతంగా ఉన్న నైపుణ్యాలను వెలుగు తీసే విధంగా చేస్తూ ఆదర్శంగా నిలిచారన్నారు విద్యార్థులకు ఆయన అందించిన కార్యక్రమాలే ఆయనకు ఈ అవార్డు రావడానికి కారణమైందన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులలో ఉన్న గుణాత్మకతను గుర్తించి వారిలోని ప్రతిభను బయటకుతీసేందుకు కృషి చేసినట్లయితే విద్యార్థుల యొక్క భవిష్యత్తు బంగారమయం అవుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ మండల విద్యాశాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక వైకుంటపురం 31వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మంచాల ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య హాజరయ్యారు. వైకుంతపురంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేదవానికి కూడు, నీడ గుడ్డ,ఇవ్వాలని ముఖ్య ఉద్దేశంతో రూపకల్పన చేసిన వ్యక్తి ఎన్టీ రామారావు అని తాము చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వార్డు ముఖ్య నాయకులు, కమిటీ సభ్యులు, కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశయాలే మా ఊపిరి

● వర్ధంతి వేడుకల్లో మంత్రి భావోద్వేగ ప్రసంగం ● జిల్లా పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు
● రక్తదాన శిబిరంలో పాల్గొని 300 మందికి పైగా రక్తదానం.. అభినందించిన మంత్రి ● పేదలతో కలిసి సహపంక్తి భోజనం చేసిన మంత్రి నారాయణ




**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన లెజెండరీ బ్లడ్ డొనేషన్ క్యాంపును మంత్రి ప్రారంభించారు. సుమారు 300 మందికి పైగా కార్యకర్తలు, యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం నర్తకి సెంటర్లో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా వడ్డించారు. ఆ తర్వాత పేదలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడాతూ.. సినీ రంగంలో పౌరాణిక, జానపద పాత్రలకు ప్రాణం పోసి మకుటం లేని మహారాజుగా వెలుగొందడమే కాకుండా, రాజకీయాల్లోనూ ఎన్టీఆర్ ఒక విప్లవం సృష్టించారని పేర్కొన్నారని.. తెలుగు వారికి కూడు, గుడ్డ, నీడ కల్పించాలనే సంకల్పంతో 2 రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా గృహాల వంటి పథకాలను ప్రవేశపెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆస్తిలో మహిళలకు 50శాతం హక్కు కల్పించిన ఘనత ఆయనదేనని, ఆయన ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు నాణ్యమైన ఇళ్లు, బియ్యం అందిస్తున్నారని, ఎన్టీఆర్ ఆశయాలను తామంతా కొనసాగిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, పార్లమెంట్ అధ్యక్షులు బీద రవిచంద్ర, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మి నాయుడు, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ఇన్‌చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్, నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ జెడ్ శివప్రసాద్, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, మామిడాల మధు, ధర్మవరపు సుబ్బారావు, దోర్నాల హరి బాబు, దర్శి హరికృష్ణ, పనాబాక భూలక్ష్మి, ఐటీడీపి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు రసూల్, తిరుమల నాయుడు రాష్ట్ర ముఖ్య నాయకులు, జిల్లా ముఖ్య నాయకులు రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ మరణించి మూడు దశాబ్దాలు దాటినా ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు తెలుగువారి హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా బుచ్చిరెడ్డి పాళెం మండలం దామరమడుగు గ్రామంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్వర్గీయ ఎన్టీఆర్ అభిమానులు నందమూరి తారక రామారావు అరుదైన చిత్రాలుతో ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని తిలకించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలకు స్వర్గీయ ఎన్టీఆర్ ఆద్యులని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి నింపాలని ఉద్దేశంతో మార్చి 29న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోవూరు నియోజకవర్గంలో మహానేత ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆమె ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్‌ల సారధ్యంలో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ మహానేత ఆశయాలను ముందుకు తీసుకెళ్తుందని ప్రశంసించారు.



వారసత్వం అంటే తండ్రి, తాతల సంపద పంచుకోవడంలోనే కాదు వారి ఆశయ సాధనలో సైతం అంటూ యువనేత లోకేష్ ఆచరణలో నిరూపిస్తున్నారని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కొనియాడారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు ఇచ్చి మహిళ సాధికారతకు ఎన్టీఆర్ కొత్త అధ్యాయం రాశారన్నారు. కూడు, గూడు, గుడ్డ తెలుగుదేశం పార్టీ విధానమని పేదల ఆకలి తీర్చేందుకు 2 రూపాయలకే కిలో బియ్యంతో పాటు రాష్ట్రంలో లక్షలాది మంది పేదలకు పక్కా ఇళ్ళు నిర్మించి ఇచ్చిన ఘనత మహానేత ఎన్టీఆర్ గారికే దక్కుతుందన్నారు. మండల వ్యవస్థ ద్వారా పరిపాలన వికేంద్రీకరణ చేపట్టి స్థానిక పరిపాలనలో బలహీన వర్గాలకు రిజర్వేషన్ల ద్వారా ఎన్టీఆర్ రాజ్యాధికారం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బెజవాడ జగదీష్, సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, బుచ్చి ఛైర్ పర్సన్ మరియు వైస్ ఛైర్మన్ మోర్ల సుప్రజ, యరటపల్లి శివకుమార్ రెడ్డి, చేనేత సంఘ నాయకులు కెవి శేషయ్య, స్థానిక నాయకులు బెజవాడ కిషోర్, బాబురెడ్డి, రియాజ్, గోళ్ళ శేషయ్య, గౌస్ బాషా, కరీముల్లా, టిడిపి క్లస్టర్ యూనిట్, బూతు కమిటీ కన్వీనర్లు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## అనాధ శవాన్ని ఆదరించిన దర్గామిట్ట పోలీసులు



**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** దర్గామిట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని 75 ఏళ్ళ అనాధ వృద్ధుడు కొండాయపాలెం గెట్ రోడ్‌లో మృతిచిందినట్లు దర్గా మిట్ట పోలీసులు ఆదివారం గుర్తించారు. వెంటనే సీఐ కళ్యాణ్ రాజు, సిబ్బంది శ్రీనివాసులు, నరేష్‌లు కలిసి 108 వాహనం ద్వారా వృద్ధుని మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలలోని మార్చురీ రూమ్‌కు తరలించారు.



## శ్రీ వైద్య వీరరాఘవ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** అమావాస్య సందర్భంగా నెల్లూరు నగరం రాంనగర్ వేమాల శెట్టి బావి సమీపంలోని శ్రీ వైద్య వీరరాఘవ స్వామి ఆలయానికి వెళ్లిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. ప్రశాంతి రెడ్డి ప్రత్యేక పూజల చేసి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి ఆశీర్వచనాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇంచార్జ్ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నగర మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, తెలుగుదేశం నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డిలతో కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గరుడ వాహనంపై శ్రీ రంగనాథుడు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకులపేట, శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు ఆదివారం తైఅమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ స్వామి వారికి బంగారు గరుడ సేవ ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభమైన గరుడ వాహన సేవలో స్వామి వారు భక్తులకు దివ్య మంగళ స్వరూపంలో దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి 'చుండూరు వారి వనంతోపు నిర్దిష్ట ధర్మదాయం' వారు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఈ వేడుకలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, దేవస్థాన అర్చకులు, కార్యాలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

## పోలేరమ్మకు ప్రత్యేక పుష్పాలంకరణ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కృష్ణపట్నం గ్రామ దేవత మొలకపోలేరమ్మకు ఆదివారం ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. తెలుగు బేరి వైశ్య భక్త బృందం ఉభయ కర్తలగా వ్యవహరిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం చేస్తున్న కార్యక్రమంలో భాగంగా గ్రామ దేవతకు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు ఆలయానికి విచ్చేసి గ్రామ దేవత దర్శించుకుని మొక్కులు తీర్చుకొని ఆశీస్సులు తీసుకున్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ జరిగింది. కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.